నేడు హుండీల లెక్కింపు

దిలావర్‌పూర్ మార్చి 10: మండలంలోని శ్రీ మాతా అన్నపూర్ణ కదిలి పాపహరేశ్వర, శ్రీకాల్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాల హుండీలను సోమవారం లెక్కిస్తున్నట్లు ఆలయ ఈవో రవికిషన్‌గౌడ్, ఆలయ చైర్మన్లు వెంకట్‌రావు, పూజారం మహేశ్ తెలిపారు. కదిలి ఆలయం వద్ద ఉదయం 10 గంటలకు, కాల్వ ఆలయం వద్ద మధ్యాహ్నం 2 గంటలకు శివరాత్రికి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కిస్తున్నట్లు తెలిపారు.

టీయూటీఎఫ్ కార్యవర్గం

నిర్మల్ అర్బన్, మార్చి 10: తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) నిర్మల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా ముస్కు పరమేశ్వర్ రెడ్డి, అధ్యక్షుడిగా తొడి శెట్టి రవికాంత్, ప్రధాన కార్యదర్శి వహీద్ ఖాన్, కోశాధికారిగా పోల ధర్మరాజ్, సహాధ్యక్షుడు సునీల్ రెడ్డి, ఎం. నాగరాణి, సంయుక్త కార్యదర్శి మేడారం శ్రీనివాస్, వేముల శివరాణి, కార్యదర్శులు భీమా భూపతి, వీర్బాపాటిల్, నారాయణ రెడ్డి, రాథోడ్ రఘునాథ్, జ్ఞానేశ్వర్ రావు, స్వామి రెడ్డి, వినోద్ రాజ్, కోటేశ్, సాయన్న, ఆడిట్ కమిటీ కన్వీనర్ శరత్ చంద్రా రెడ్డి, సభ్యులుగా నరేశ్ ఎన్నికయ్యారు. కొత్త కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.

సంకల్ప్ వెల్ఫేర్..

సంకల్ప్ వెల్ఫేర్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మూడారపు కాశీ విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి కుంట సాయి కుమార్, కోశాధికారి సూరం రఘు, ఉపాధ్యక్షుడు ఆయిట్ల రాజేశ్, అయిటి కిషోర్, కత్తెరపాక శంకర్, ఉప కోశాధికారి దోమకొండ రఘు, సంయుక్త కార్యదర్శి ప్రవీణ్, సాయికుమమార్, ప్రచార కార్యదర్శి సాయిచంద్ వర్మ, సలహా సభ్యులుగా కత్తి పెల్లి నగేశ్, సాయినాథ్, సాయిచరణ్, గంజి రాజు, అల్లాడి పవణ్ తేజ్, గొజ్జ, సునిల్, సుజయ్, రాకేశ్ తదితరులున్నారు. కొత్త కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్ టౌన్, మార్చి 10: ఖానాపూర్ పట్టణంలోని 110 ఎకరాల్లో ప్రభుత్వం కేటాయించిన ఖబ్రస్థాన్, ఈద్గా అభివృద్ధి కోసం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని ఉర్దూ భవన్‌లో ఖానాపూర్ ఎంపీపీ అబ్దుల్ మోహిద్ ఆధ్వర్యంలో మత పెద్దలు, అన్ని మసీదుల అధ్యక్షుల ఆధ్వర్యంలో అదివారం కార్యవర్గం ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షుడిగా షబ్బీర్ పాషా, ప్రధాన కార్యదర్శిగా ఖైసర్ మోహినొద్దీన్, గౌరవాధ్యక్షుడిగా అబ్దుల్ మాజీద్, ఉపాధ్యక్షుడు షోయబ్ హుస్సేన్, కార్యదర్శిగా షౌకత్ పాషా, సంయుక్త కార్యదర్శిగా మేహరాజ్ ఉద్దీన్, కోశాధికారిగా వాసేఖాన్, లీగల్ అడ్వైజర్‌గా సలీంఖాన్, ఆసిఫ్‌అలీ, సభ్యులుగా మౌలానా ఖైసర్, కలీమ్, అఖిల్, సలహాదారులుగా యుసూఫ్‌ఖాన్, అమానుల్లాఖాన్‌ను ఎన్నుకున్నారు.

'ఔట్' సోర్సింగ్..

కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఊస్ట్

- నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఒప్పంద కార్మికులకు ఉద్వాసన
- గడువు ముగియగా, రెన్యువల్ చేయని ప్రభుత్వం
- వీధిన పడనున్న బాధిత కుటుంబాలు
- ఇప్పటికే ఆరుగురి తొలగింపు

నిర్మల్ జిల్లాప్రభుత్వ వైద్య కళాశాల, జనరల్ దవాఖాన

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 10 : కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మల్‌లో వైద్య కళాశాల ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉన్న నిర్మల్ ప్రధాన దవాఖానతో పాటు, మాతా శిశు ఆరోగ్య కేంద్రం బోధనాసుపత్రులుగా మారాయి. దవాఖానలు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ) పరిధిలోకి వెళ్లాయి. ఈ దవాఖానల్లో సుమారు 50 మందికి పైగా ఉద్యోగులు ఔట్ సోర్సింగ్ కింద విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిని ఏటా గడువు ముగియగానే రెన్యువల్ చేస్తారు. కాగా, ఈ ఉద్యోగుల గడువు ఈ నెల 31న ముగియనుంది. ఐసీయూ, బ్లడ్ బ్యాంకు కూడా డీఎంఈ పరిధిలోకి వెళ్లడంతో, ఇందులో నుంచి కొంతమంది ఉద్యోగులను తీసుకున్నారు.

జిల్లాలో వైద్య విధాన పరిషత్ కింద భైంసా, ఖానాపూర్, నర్సాపూర్ దవాఖానలు ఉన్నాయి. అక్కడ పనిచేసే ఉద్యోగులను గడువు ముగిసిన తర్వాత రెన్యువల్ చేస్తారు. ఐతే డీఎంఈ పరిధిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ప్రస్తుతం ఉన్న ఈ ఉద్యోగుల్లో ల్యాబ్ టెక్నీషియన్లు, రేడియాలజిస్టులు, స్టాఫ్‌నర్సులు, అంబులెన్స్‌ల డ్రైవర్లు, ఎలక్ట్రీషియన్లు, దోభీ, తదితర ఉద్యోగులు ఉన్నారు. కాగా, ఇప్పటికే స్టాఫ్‌నర్సులు, రేడియాలజీ విభాగంలో పనిచేస్తున్న ఆరుగురు ఉద్యోగులను తొలగించారు.

విధుల్లోకి తీసుకోవాలి

బోధనాసుపత్రిలో పనిచేస్తున్న వారిని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, పలు సంఘాల నాయకులు కోరుతున్నారు. గత 15 ఏళ్లుగా చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు. లేదంటే తమ కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉందని చెబుతున్నారు.

మహిళల అభ్యున్నతిలో సావిత్రీబాయి పాత్ర కీలకం

- పూలే వర్ధంతి వేడుకల్లో వక్తలు

నిర్మల్ అర్బన్, మార్చి 10: మహిళల అభ్యున్నతిలో సావిత్రీబాయి పూలే పాత్ర ఎంతో కీలకమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కృష్ణం రాజు, జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలో పూలే వర్ధంతి సందర్భంగా ఆదివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సావిత్రీ బాయి పూలే ఆశీర్వాదంతోనే మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. జిల్లా కో కన్వీనర్లు కత్రోజ్ అశోక్ చారి, సిరికొండ రమేశ్, కిషన్, కార్యనిర్వాహక అధ్యక్షుడు మార్కంటి జీవన్ ఉన్నారు.

నిర్మల్ టౌన్, మార్చి 10: జిల్లా ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో విద్యారంగ వ్యాప్తికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. జిల్లా ప్రగతి శీల మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, నాయకులు రాజన్న, చిన్న రాజు, భూమక్క, సునీల్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

భైంసాలో..

సారంగాపూర్: నివాళులర్పిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

భైంసా, మార్చి10: పట్టణంలోని కమలా జిన్నింగ్ ఫ్యాక్టరీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, బుద్ధిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బలహీన వర్గాల మహిళలకు ఉద్యమాలు నేర్పి, వారిని బానిసత్వం, వెట్టి చాకిరి నుంచి విముక్తి చేసేందుకు కృషి చేసిన ఆదర్శ మహిళ అని కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు శంకర్ చంద్రే, ఓం ప్రకాశ్ లడ్డా, సదాశివ్ పటేల్, దేవిదాస్, శ్యాంరావు పటేల్, సిద్ధం వార్ వివేకానంద, బంకాబాబు, లవకుశ, శరత్, ది బుద్ధిస్ట్ సొసైటీ భైంసా అధ్యక్షుడు ప్రసన్నజిత్ హెమ్లె తదితరులున్నారు.

నిర్మల్ టౌన్: నివాళులర్పిస్తున్న నాయకులు

సారంగాపూర్, మార్చి 10: మండల కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం సావిత్రీబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పిల్లి నాగయ్య మాట్లాడుతూ దేశంలో అసమానతలు, అంటరానితనం నిర్మూలన కోసం, మహిళల విద్య కోసం జీవితాంతం పోరాడిన మహానీయురాలు సావిత్రీ బాయి పూలే అన్నారు. బీఎస్ఐ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కొంతం మురళీధర్, అంబేద్కర్ సంఘం నాయకులు వినోద్, రఘు, దేవిశంకర్, లస్మయ్య, మారుతి, ముత్యం, జాదవ్ శంకర్, శ్రీనివాస్, సాయన్న, సూర్యం తదితరులున్నారు.

శాంతియుతంగా నిర్వహించుకోవాలి

- ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్

భైంసా, మార్చి, 10 : శాంతియుతంగా పండుగలను నిర్వహించుకోవాలని ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ సూచించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో ముస్లిం మత పెద్దలు, నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. పట్టణ సీఐ రాజారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్, ఎస్ఐ గౌసోద్దీన్, నాయకులు తదిత రులు న్నారు.

మాట్లాడుతున్న ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రశంసా పత్రాలు అందుకున్న మహిళలు

నిర్మల్ టౌన్, మార్చి 10: జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో కలాం స్నేహం వ్యవస్థాపక సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆది వారం సాయంత్రం నిర్వహించారు. ప్రముఖ కవులు కృష్ణం రాజు, బొందిడి పురుషోత్తం వైద్యులు శృతి, బొందిడి పురుషోత్తం, పద్మ, శ్రీదేవి, అలేఖ్య, రజిత, స్రవంతి, నిర్వాహకులు కొండూరి పోతన్న, కడారి దశరథ్, తదితరులున్నారు.

ముగిసిన ఉత్సవాలు

- ఆలయాల్లో భక్తుల తాకిడి

కుభీర్: ఆలయంలో కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు

లక్ష్మణచాంద, మార్చి 10: మండలంలోని బాబాపూర్ రాజరాజేశ్వరస్వామి జాతర ఆదివారంతో ముగిసింది. మూడు రోజులుగా మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. శనివారం రాత్రి స్వామివారి పల్లకీ సేవతోపాటు, రథోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

పార్డి(బీ)లో..

కుభీర్, మార్చి 10: మండలంలోని పార్డి(బీ) లోని శ్రీరాజరాజేశ్వర ఆలయంలో ఆదివారం ఉదయం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం కనుల పండువగా సాగింది. వేలాది మంది భక్తులు తరలివచ్చారు. జంగం దత్తాత్రి, చైర్మన్ వీ మోహన్, ఎంపీపీ తూం లక్ష్మి, తాజా మాజీ సర్పంచ్ తూం పుష్పలత, నాయకులు తూం రాజేశ్వర్, చిమ్మన్ పోశెట్టి, మాజీ సర్పంచులు రాజన్న, మల్లన్న, ఆలయ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక కళ్యాణ మండపంలో ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రదర్శనను ఆలయ కమిటీ ప్రారంభించింది. కాగా గ్రామానికి చెందిన మడి పోశెట్టి ఈలింగాలను సమకూర్చి దేశంలోని పన్నెండు జ్యోతిర్లింగాలను ప్రదర్శనలో ఉంచారు. ఎంపీపీ తూం లక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూం రాజేశ్వర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దస్తురాబాద్,మార్చి 10: గొడిసేర్యాల శ్రీరాజరాజేశ్వరాస్వామి ఆలయంలో ఆదివారం కూడా భక్తుల రద్దీ నెలకొంది. స్వామి వారిని దర్శించుకొని, మల్లన్న, పోచమ్మ బోనాల పండుగ నిర్వహించినట్లు అర్చకుడు సిడాం లక్ష్మణ స్వామి తెలిపారు.

ఓలాలో అంతర్రాష్ట్ర కుస్తీ పోటీలు

కుంటాల, మార్చి, 10: ఓలా గ్రామంలో అంతర్రాష్ట్ర కుస్తీ పోటీలను నిర్వహించారు. తెలంగాణ, మహారాష్ట్ర నుంచి మల్లయోధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దాదాపు 450 మంది హాజరయ్యారు. నాందెడ్ జిల్లా భోకర్ తాలుకాకు చెందిన బిదిరాలికి చెందిన సాయి నాథ్ విజేతగా నిలవగా, నగదు, రెండు తులాల వెండి కడియాన్ని అందజేశారు. ఎస్ఐ రజనికాంత్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

హామీలు మరిచిన కాంగ్రెస్

- ఆరు గ్యారెంటీల ఊసే లేదు
- ఎమ్మెల్యే రామారావు పటేల్

కుభీర్, మార్చి 10: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచిందని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ విమర్శించారు. మండలకేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో 135 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలును మరిచిందని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి పథకంలో భాగంగా తులం బంగారం ఇస్తామని మాట ఇచ్చి, ఆడ పిల్లల తల్లిదండ్రులను మోసం చేసిందన్నారు. తహసీల్దార్ ముంజం సోము, ఎంపీడీవో శ్రీనివాస్, ఇంచార్జి ఎంఈవో చంద్ర కాంత్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ రేకుల గంగాచరణ్, మాజీ ఎంపీపీ బొయిడి విఠల్, సాంబ్లి రమేశ్, నిగ్వ ఎంపీటీసీ దేవీదాస్, కొట్టె హన్మాండ్లు, ఏశాల దత్తాత్రి, దత్తహరి, జాదవ్ గోపీచంద్, కనకయ్య, ఎన్నీల నాగేందర్ నాయకులు పాల్గొన్నారు.

భైంసా: చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రామారావు

భైంసా, మార్చి10: పట్టణంలోని నర్సింహా కల్యాణ మండపంలో ఆదివారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రామారావు పటేల్ అందించారు. తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్లు అమీర్, ఫయజుల్లాఖాన్, గౌతం పింగ్లే, దశరథ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, ఎంపీపీలు రజాక్, అప్క గజ్జారాం, నాయకులు సోలంకి భీంరావు, సాంబ్లీ రమేశ్, గాలి రాజు, పోశెట్టి, తోట రాజు, భైంసా పట్టణాధ్యక్షుడు మల్లేశ్, ఫెరోజ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

క్రీడల్లో రాణించాలి

దస్తురాబాద్, మార్చి 10: గ్రామీణ క్రీడాకారులు వివిధ క్రీడల్లో రాణించాలని మున్యాల గూడెంలోని నాగు స్వామి ఆలయ అర్చకుడు నాగు స్వామి సూచించారు. శివరాత్రి సందర్భంగా వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి రూ. 13వేలు, ద్వితీయ రూ. 8 వేలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అర్చకుడు

పెరిగిన ఉష్ణోగ్రతలు

నిర్మల్ అర్బన్, మార్చి 10: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్రంలోనే గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఉమ్మడి జిల్లాలో ఆదివారం నమోదయ్యాయి. ఉమ్మడి జిల్లాలోని మంచిర్యాల్, నిర్మల్ జిల్లాలో ఆదివారం 39.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో 39.6 డిగ్రీలు, కుమ్రం భీం ఆసిఫాబాద్‌లో 39.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా అత్యధికంగా 16.7 డిగ్రీలు ఆదిలాబాద్ జిల్లాలోనే నమోదు కావడం గమనార్హం. మార్చి మొదటి వారంలోనే పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మధ్యాహ్నం బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు.

వ్యాసరచన పోటీలు

వ్యాస రచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

భైంసా, మార్చి, 10: పట్టణంలోని యూనివర్సల్ పోస్టల్ యూనియన్ సేవల్లో భాగంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు ఇంటర్నేషనల్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భైంసా సబ్ డివిజినల్ పోస్టల్ అధికారి జే. దిలీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకుంటూ ముందుకు సాగాలన్నారు. అనంతరం జడ్పీఎస్ఎస్ బాలికల ఉర్దూ మీడియం పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించగా పలు పాఠశాలలకు చెందిన 128 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరు జాతీయ స్థాయిలోఎంపికైతే ప్రథమ బహుమతి రూ. 50 వేలు, ద్వితీయ బహుమతి రూ. 25 వేలు, తృతీయ బహుమతి రూ. 10 వేలు, రాష్ట్ర స్థాయిలో ఎంపికైతే ప్రథమ బహుమతి రూ. 25 వేలు, ద్వితీయ బహుమతి రూ. 10 వేలు, తృతీయ బహుమతి రూ. 5 వేలు ఇవ్వనున్నారని తెలిపారు. పాఠశాల హెచ్ఎం గంగాప్రసాద్, ఎస్వీఎం గంగయ్య, నరేశ్, తపాలా సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఐకి ఘన సన్మానం

నిర్మల్ అర్బన్, మార్చి 10: నిర్మల్ పట్టణ సీఐ అనిల్‌ను ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల మొక్కను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అబ్దుల్ సాదిక్, చాత్ర యువ సంఘర్షణ సమితి అధ్యక్షుడు అరవింద్, సమీర్ తదితరులున్నారు.

ఉత్తమ వైద్యురాలిగా స్వప్న

నాళం స్వప్న

నిర్మల్ అర్బన్, మార్చి 10: హైదరాబాద్‌లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ఇందులో ఉత్తమ వైద్యులకు అవార్డులు ప్రదానం చేశారు. నిర్మల్ పట్టణానికి చెందిన చిన్నపిల్లల వైద్య నిపుణురాలు నాళం స్వప్న ఉత్తమ వైద్యురాలిగా అవార్డును అందుకున్నారు. ఆమెను పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది అభినందించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సారంగాపూర్, మార్చి 10: మండలంలోని కంకెట, మల్లక్‌చించోలి గ్రామాల్లో ఈజీఎస్ ద్వారా సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నాయకులు భూమిపూజ చేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు కరిపె విలాస్, ఎంపీటీసీలు మేకల లక్ష్మణ్, సరిత, నాయకులు రాంశంకర్‌రెడ్డి, వడ్డేరాజేందర్‌రెడ్డి, గంగారెడ్డి, చెన్నరాజేశ్వర్, కోరిపెల్లి రాజేశ్వర్‌రెడ్డి, సిందికర్ శ్రావణ్, సాహెబ్‌రావు, బ్యాగరి ఎల్లన్న, రాథోడ్ నారాయణ, సామల వీరయ్య, బడిపోతన్న, కరుణాసాగర్‌రెడ్డి, నరేశ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

సారంగాపూర్, మార్చి 10: మండలంలోని మల్లక్‌చించోలిలో సోమవారం నుంచి జరిగే మల్లన్న జాతర ఏర్పాట్లను ఆదివారం ఎస్ఐ చంద్రమోహన్ పరిశీలించారు. పూర్తి వివరాలు కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై వారికి పలు సూచనలు చేశారు. ఇందులో కమిటీ సభ్యులు శేఖర్, నరేష్ తదితరలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

దస్తురాబాద్, మార్చి 10: మండలంలోని రేవోజిపేట గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రాన్ని యూత్ సభ్యులు, నాయకులు ప్రారంభించారు. స్థానికులు పాల్గొన్నారు.

ఎన్నారై పాలసీని అమలు చేయాలి

మామడ, మార్చి10: రాష్ట్రంలో సంపూర్ణ ఎన్నారై పాలసీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తెలంగాణ జీడబ్ల్యూఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు దోనికేని కృష్ణ అన్నారు. కొరిటికల్ గ్రామంలో తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ ఆధ్వర్యంలో ఎన్నారై పాలసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్ఫ్ దేశాలకు వలస వెళ్లి అనేక ఇబ్బందులకు గురవుతున్న వారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టి రాజు, నాయకులు నల్ల లింగారెడ్డి,పాట్కూరి బాపురెడ్డి, ప్రశాంత్, మహేశ్, లింగమయ్య, నాగరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వానికి బుద్ధి చెప్పాలె..

నిర్మల్ టౌన్, మార్చి 10: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య అన్నారు. నిర్మల్‌లో ఆదివారం సాయంత్రం సీపీఎం జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. దేశంలో మోదీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే కుట్రలు చేస్తున్నదని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన బీజేపీకి ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నాయకులు గౌతంకృష్ణ, నూతన్‌కుమార్, సురేశ్, తిరుపతి, శంబు, తదితరులున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నర్సాపూర్ (జీ),మార్చి 10: మండలంలోని నందన్ ఎక్స్ రోడ్డు వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్(TS 18T2289)ను పట్టుకున్నట్లు ఎస్ఐ హన్మాండ్లు తెలిపారు. ఆదివారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, పట్టుకొని సీజ్ చేసి తదుపరి చర్యల కోసం తహసీల్ కార్యాలయానికి పంపినట్లు చెప్పారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు

నిర్మల్ అర్బన్, మార్చి 10: నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1997-2000 బ్యాచ్ డిగ్రీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం మయూరి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. దాదాపు 24 ఏండ్ల తర్వాత విద్యార్థులు ఒక్క చోట చేరడంతో, నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత స్థితిగతులు మాట్లాడుకున్నారు. పాటలు పాడి నృత్యాలు చేశారు. అప్పటి అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సోన్, మార్చి 10: వెల్మల్ బొప్పారం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 2007-08 బ్యాచ్ విద్యార్థులు, ప్రస్తుతం వివిధ వృత్తుల్లో స్థిరపడ్డారు. వారంతా కలుసుకొని, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాఠశాల హెచ్ఎం విద్యాసాగర్, మునీందర్‌రాజు, రమేశ్, సురేందర్‌రెడ్డి, నహీద్‌పాషా, రామకృష్ణరావు, లింగయ్య, సురేశ్, పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు